# <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.29-04-2017 శనివారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 24-04-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/39 - ది.06-04-2017న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/40 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని **14వ డివిజన్, కృష్ణలంకలోని బాలాజీనగర్ కర్మల భవనమును** మూడు సంవత్సరముల కాలముపాటు లీజుకిచ్చుకుగాను ది.15-02-2017వ తేదిన టెండర్-కమ్-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.23-02-2017న టెండరు కం బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరులో టెండరుదారులు ఆఫరు చేసిన లీజు అద్దె వివరములు ఈ క్రింది పట్టికలో చూపడమైనది.

**<u>బాలాజీనగర్ కర్మల భవనము, విజయవాడ:</u>**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | జె.సతీష్ రెడ్డి | 2,29,500 | 2,33,000 | **<u>2,34,000</u>** | 57,375 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | బి.వంశీకృష్ణ | 2,29,500 | 2,32,000 | 2,30,000 | 57,375 | |

పై తెలిపిన పట్టికలో చూపబడిన ప్రకారము, **బాలాజీనగర్ కర్మల భవనమునకు** రెండు టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరులో శ్రీ జె.సతీష్ రెడ్డి గారు సీల్డు టెండరు నందు **రూ.2,34,000/-లను** కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, ఆఫరు చేసిన మొత్తములో 50% అనగా రూ.1,17,000/-లను రెండు డిమాండ్ డ్రాఫ్ట్లు మరియు ఒక VMC చలానా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. ఇంకనూ, చెల్లించవలసిన లీజు అద్దె రూ.1,17,000/-లు మరియు సర్వీస్ టాక్సు 15% చొప్పున రూ.35,100/-లు కలిపి మొత్తము రూ.1,52,100/-లను నగరపాలక సంస్థకు చెల్లించిన తదుపరి, శ్రీ జె.సతీష్ రెడ్డి గారికి ఒక సంవత్సరమునకు అద్దె **రూ.2,34,000/-లు** మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారు నిర్ణయించు పన్నులు, ఛార్జీలతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-151287/2015)

3/41 - విజయవాడ నగరపాలక సంస్థ, **59వ డివిజన్** నందు ఫ్లాట్ నెం.2520A దగ్గర గల **కండ్రిక కమ్యూనిటీ హాలును** మూడు సంవత్సరముల కాలముపాటు లీజుకిచ్చుకుగాను ది.15-02-2017వ తేదిన టెండర్-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.23-02-2017వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరులో టెండరుదారులు ఆఫరు చేసిన లీజు అద్దె వివరములు ఈ క్రింది పట్టికలో చూపడమైనది.

<u>కండ్రిక కమ్యూనిటీ హాలు, విజయవాడ:</u>

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | జె.సతీష్ రెడ్డి | 52,808 | **<u>55,000</u>** | 54,000 | 13,202 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | బి.వంశీకృష్ణ | 52,808 | 54,000 | 53,000 | 13,202 | |

పై తెలిపిన పట్టిక ప్రకారము, **కండ్రిక కమ్యూనిటీ హాలునకు** రెండు టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరులో శ్రీ జె.సతీష్ రెడ్డి గారు బహిరంగ వేలము నందు **రూ.55,000/-లను** ఆఫరు చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, ఆఫరు చేసిన మొత్తములో 50% అనగా రూ.27,500/-లను రెండు డిమాండ్ డ్రాఫ్ట్ ల ద్వారా మరియు VMC చలానా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. ఇంకనూ, చెల్లించవలసిన లీజు అద్దె రూ.27,500/-లు మరియు సర్వీస్ టాక్సు 15% చొప్పున రూ.8,250/-లు కలిపి మొత్తము రూ.35,750/-లను నగరపాలక సంస్థకు చెల్లించిన తదుపరి, శ్రీ జె.సతీష్ రెడ్డి గారికి ఒక సంవత్సరమునకు అద్దె **రూ.55,000/-లు** మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారు నిర్ణయించు పన్నులు, ఛార్జీలతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది

(Rc.N4-156466/2015)

4/42 - విజయవాడ నగరపాలక సంస్థ నందు గల వివిధ స్కూళ్లలోని విద్యార్థినీ, విద్యార్థులకు యోగా టీచర్ శిక్షణ ఇచ్చుచున్నారు. యోగా ట్యూటర్ అయిన శ్రీమతి టి. సూర్యచంద్ర కుమారి గారికి స్టాండింగ్ కమిటీ వారి తీర్మానము ప్రకారము నెలకు వేతనము రూ.13,500/- లు చెల్లించుచున్నాము. వీరి యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-3-2017తో ముగియుచున్నది.

శ్రీమతి టి. సూర్యచంద్ర కుమారి, యోగా టీచర్ యొక్క సేవలు విజయవాడ నగరపాలక సంస్థ హైస్కూల్సు నందు గల విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్యము మరియు చదువు నందు మంచి ఫలితములు సాధించుటకు యోగా ఉపయోగపడుచున్నందున ఈమె యొక్క సేవలు వినియోగించుటకుగాను, ఈమె యొక్క కాంట్రాక్టు కాల పరిమితిని మరియొక 12 నెలలపాటు అనగా ది.2-4-2017 నుండి ది.31-3-2018 వరకు మరియు ది.1-4-2017 ఒక రోజు బ్రేక్ ఆఫ్ సర్వీసెస్‌గా పరిగణించుచూ నెలకు వేతనము రూ.13,500/-ల చొప్పున పొడిగించుటకుగాను మరియు ప్రస్తుతము అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారము కృష్ణా జిల్లా సమైక్య వారితో కాంట్రాక్టు పొడిగించుటకుగాను

అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనను స్థాయీ సంఘం వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.C6-160738/2010)

5/43 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రాజెక్టు డివిజన్-III నందు కాంట్రాక్టు పద్ధతిపై నలుగురు పనిచేయుచున్నారు. అందులో టెక్నికల్ (3) మరియు నాన్- టెక్నికల్ (1) చాలా సంవత్సరాల నుండి పని చేయుచున్నారు. వారి యొక్క టెండర్ కాల పరిమితి ది.31-3-2017తో ముగియుచున్నది. సదరు ఈ నలుగురు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది ప్రాజెక్టు డివిజన్ నందు జరుగు పనులు మరియు నిర్వహణ చేయుటకు అవసరమై వున్నది. కావున, ఈ నలుగురిని ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు కొనసాగించుటకు SoR 2016-17 ప్రకారం అంచనాలు తయారు చేయడమైనది. అంచనా విలువ రూ.8,90,000/- లు వచ్చి యున్నది. అంచనా వివరములు ఈ క్రింది పట్టిక యందు పొందుపరచడమైనది.

| *క్రమ సంఖ్య* | *సిబ్బంది* | *పీరియడ్ మరియు రోజులు* | *దినమునకు నిర్ణయించబడిన వేతనం* | *మొత్తం రూ.* |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ టెక్నికల్ వర్కర్స్ (ఐ.టి.ఐ) | ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు 730 రోజులు (2 x 365 = 730) | 520 (730 x 520) | 3,79,600-00 |
| 2 | కాంట్రాక్టు స్కిల్డ్ టెక్నికల్ వర్కర్స్ (డిప్లొమ) | ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు (1 x 365 = 365) | (645 x 365) | 2,35,425-00 |
| 3 | మజ్దూర్ | ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు (1 x 365 = 365) | (366.67 x 365) | 1,33,834-55 |
| | | | | 7,48,859-55 |
| | | | EPF Share - 13.36% | 1,00,047-64 |
| | | | ESI Share - 4.75% | 35,570-83 |
| | | | ప్రొవిజన్ | 5,521-99 |
| | | | **మొత్తం =** | **8,90,000-00** |
| (అక్షరాలా ఎనిమిది లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రాజెక్టు డివిజన్-III అవుట్ సోర్సింగ్ నందు కాంట్రాక్టు పద్ధతిపై నలుగురు టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ వర్కు ఇన్స్పెక్టర్లు ది.01-04-2017 నుండి ది.31-3-2018 వరకు వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.8,90,000/-లు వ్యయం అగును. ఈ మొత్తం నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2017-18 నందు పొందుపరచడమైనది. కావున, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచడమైనది.
(Rc.TCE-109846/2017)

6/44 - విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగము నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 16 యం.జి.డి. ప్లాంట్ నిర్వహణ మరియు బూష్టర్స్, నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియజేయబడిన కాంట్రాక్ట్ లేబర్ అవసరమై ఉన్నారు :

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు | .. | స్కిల్డ్ లేబర్ | .. | 09 నెం. |
| (16 యం.జి.డి. ప్లాంట్) | | అన్-స్కిల్డ్ లేబర్ | .. | 15 నెం. |
| | | **మొత్తము** | .. | **24 నెం.** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబర్ సప్లయ్ అగ్రిమెంటు ది.31-03-2017తో ముగియునందున, ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 24 మంది కాంట్రాక్టు లేబర్ హెడ్ వాటర్ వర్క్సు నందు 16 యం.జి.డి. ప్లాంటు మరియు బూష్టరు పంపులు నిర్వహణ నిమిత్తము సప్లయ్ చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.48,88,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ 2017-18 నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-110065/2017)

7/45 - విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగము నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 11 యం.జి.డి. ప్లాంట్ నిర్వహణ మరియు బూష్టర్స్, హెడ్ వాటర్ వర్క్సు నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ మరియు త్రాగునీటి నాణ్యతను పరిశీలించుటకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియజేయబడిన కాంట్రాక్ట్ లేబర్ అవసరమై ఉన్నారు :

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు | .. | స్కిల్డ్ లేబర్ (ల్యాబ్ టెక్నీషియన్) | .. | 01 నెం. |
| (11 యం.జి.డి. ప్లాంట్) | | స్కిల్డ్ లేబర్ | .. | 09 నెం. |
| | | అన్-స్కిల్డ్ లేబర్ | .. | 14 నెం. |
| | | **మొత్తము** | .. | **24 నెం.** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబర్ సప్లయ్ అగ్రిమెంటు ది.31-03-2017తో ముగియునందున, ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 24 మంది కాంట్రాక్టు లేబర్ హెడ్ వాటర్ వర్క్సు నందు 11 యం.జి.డి. ప్లాంటు మరియు బూష్టరు పంపులు నిర్వహణ నిమిత్తము సప్లయ్ చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.49,65,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ 2017-18 నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-110066/2017)

8/46 - విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగము నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 5 యం.జి.డి., మరియు 8 యం.జి.డి., ప్లాంట్స్ నిర్వహణ మరియు బూష్టర్స్ నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియజేయబడిన కాంట్రాక్ట్ లేబర్ అవసరమై ఉన్నారు :

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు | .. | స్కిల్డ్ లేబర్ | .. | 08 నెం. |
| (5 యం.జి.డి. మరియు | | అన్-స్కిల్డ్ లేబర్ | .. | 15 నెం. |
| 8 యం.జి.డి ప్లాంట్స్) | | **మొత్తము** | **..** | **23 నెం.** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబర్ సప్లయ్ అగ్రిమెంటు ది.31-03-2017తో ముగియునందున, ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 23 మంది కాంట్రాక్టు లేబర్ హెడ్ వాటర్ వర్క్సు నందు 5 యం.జి.డి. మరియు 8 యం.జి.డి., ప్లాంట్స్ మరియు బూష్టరు పంపులు నిర్వహణ నిమిత్తము సప్లయ్ చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.46,38,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ 2017-18 నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-110067/2017)

9/47 - విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని వివిధ స్టేడియములు, స్విమ్మింగ్ పూల్స్ మరియు యితర క్రీడా ప్రాంగణముల యందు వివిధ పనులు అనగా శుభ్రపరచుట, కాపలా విధులు నిర్వర్తించుటకుగాను 10 మందితో కూడిన 'రాజీవ్ స్విమ్మింగ్ పూల్ సి.యం.ఇ.వై. గ్రూప్' మరియు 12 మందితో కూడిన 'పండు యువజన సంఘం సి.యం.ఇ.వై. గ్రూప్' లను వరుసగా 2004, 2005 సంవత్సరములలో నగరపాలక సంస్థ UCD విభాగము ద్వారా నియమించడమైనది. వీరికి అదనముగా మరో ఇద్దరు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట జరిగినది. సదరు 24 మంది వర్కర్లు (12+10+2 = 24) నియామకపు తేదీ నుండి నగరపాలక సంస్థ క్రీడా విభాగము నందు వివిధ ప్రదేశములలో పనిచేయుచున్నారు. కాల క్రమేణా వీరిలో ఇద్దరిని క్రమ శిక్షణా చర్యలలో భాగముగా తొలగించగా, మరొక ఇద్దరు మరణించడం జరిగినది. కావున, ప్రస్తుతము మొత్తము 20 మంది వర్కర్లు మాత్రమే వివిధ క్రీడా ప్రాంగణములలో పనిచేయుచున్నారు. వీరి యొక్క కాలపరిమితి మార్చి, 2017 నాటికి ముగిసినది. కావున, వీరి యొక్క కాల పరిమితిని మరొక సంవత్సర కాలము అనగా ఏప్రిల్, 2017 నుండి మార్చి, 2018 వరకు పొడిగించుచూ వీరి వేతనముల కొరకు మనిషికి ఒక్కింటికి రూ.11,000/-ల చొప్పున 20 మందికి నెల ఒక్కింటికి రూ.2,20,000/-ల చొప్పున ఒక సంవత్సరమునకు అగు వ్యయము రూ.26,40,000/-లు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.Sports-116044/2015)

10/48- శ్రీ కె.కోటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు ది.1-10-2016న గల అర్జీ నందు తనకు "Open Reduction Internal fixation with CC screws and medial and lateral synthes plates and screws with olecranon osteotomy and tension band wiring fixation to olecranon site"

నిమిత్తము రాయల్ హాస్పటల్స్, విజయవాడ నందు ది.7-6-2016 నుండి ది.10-6-2016 వరకు వైద్యము చేయించుకున్నందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,77,946/- లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.APMR 00609 NTR VST/EHS-2017, dt.21-3-2017 నందు శ్రీకె.కోటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి వైద్య ఖర్చుల క్రింద రూ.1,00,000/- చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్, 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,00,000/- లను (లక్ష రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.కోటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
[Rc.C4-144677/2016 (E.No.114023)]

11/49- శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.15-6-2016 నుండి ది.3-9-2016 వరకు "CKD IV Sever Azotomia with HTN" ట్రీట్‌మెంటు నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,760/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.1439/MR/G7/16-17, dt.7-2-2017 నందు శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.47,360/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74 HM&FW (K1) Dept., dt.15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.47,360/- లను (నలభై ఏడు వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్కు ఇన్స్పెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-156393/2016)

12/50- శ్రీమతి జి.కోటేశ్వరమ్మ, భర్త. శ్రీ జి.వెంకటేశ్వరరావు, పెన్షనర్, PPO No.2919, ది.30-7-2015న గల అర్జీ నందు తన అత్యవసరమైన వైద్య ఖర్చులు అనగా "Right Renal Calculus & Fever & High Fever" నిమిత్తం మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, గుంటూరు జిల్లా నందు ది.09-06-2015 నుండి ది.15-06-2015 వరకు, ది.13-07-2015 నుండి ది.16-07-2015 వరకు మరియు ది.21-07-2015,

ది.17-06-2015 నుండి ది.19-06-2015 వరకు మొత్తం రూ.79,543/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తం రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.23354(1)MA-B/2016, dt.9-9-2016 నందు శ్రీమతి జి.కోటేశ్వరమ్మ, భర్త. శ్రీ జి.వెంకటేశ్వరరావు, పెన్షనర్, PPO No.2919 గారికి చెల్లించవలసిన మొత్తం రూ.56,511/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్ వారు వారి స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.56,511/-లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు శ్రీ జి.వెంకటేశ్వరరావు, పెన్షనర్, PPO No.2919 గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-135859/2015)

13/51- శ్రీమతి జి.కోటేశ్వరమ్మ, భర్త: శ్రీ జి.వెంకటేశ్వర్లు, రిటైర్డు శానిటరీ మేస్త్రీ, పెన్షనర్ PPO No.2919 ది.12-9-2016న గల అర్జీ నందు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Right renal Calcli K/C/O Hypertension, Diabets Mellitus" లతా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు ది.4-7-2015 నుండి ది.9-7-2016 వరకు మొత్తము రూ.23,043/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తం సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.1089/MR/G7/16, dt.11-11-2016 నందు శ్రీమతి జి.కోటేశ్వరమ్మ, భర్త: శ్రీ జి.వెంకటేశ్వర్లు, రిటైర్డు శానిటరీ మేస్త్రీ, పెన్షనర్, PPO No.2919 గారికి చెల్లించవలసిన మొత్తము రూ.22,593/-లుగా సిఫార్సు చేసినారు.

సూపరిరెంటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్ వారు వారి స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.22,593/-లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు శ్రీ జి.వెంకటేశ్వర్లు, రిటైర్డు శానిటరీ మేస్త్రీ, పెన్షనర్, PPO No.2919 గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-124501/2016)

14/52- ది.29-1-2015న మరణించిన శ్రీ టి.శివ నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్, కోడ్ నెం.5242 గారి భార్య అయిన శ్రీమతి టి.విజయలక్ష్మి, PPO No.3195 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/SP-004547/P-2/2016-17, dt.6-3-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) (A) ప్రస్తుతము 2015 PRC ప్రకారం సవరించిన కుటంబ పింఛను నెలకు రూ.16,610/- లు చొప్పున పింఛనుదారుకు ది.30-1-2015 నుండి ("1-C" లో చూపిన విధముగా) మరియు మరణ పారితోషికము రూ.3,44,322/- లు ("3" లో చూపిన విధముగా).

<u>ఇందు తెలిపిన లాభములను 2015 PRC నిబంధనల ప్రకారం చెల్లించబడును.</u>

(B) గతంలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.A.No.004547/FP/P-2/2015-16, తేది: 5-10-2015 ప్రకారం మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.249, తేది: 6-11-2015 ప్రకారం మంజూరు చేయబడిన కుటుంబ పింఛను నెలకు రూ.7,850/- లు చొప్పున పింఛనుదారుకు ది.30-1-2015 నుండి మరియు మరణ పారితోషికము రూ.2,58,353/- లు మంజూరు చేయబడినది.

(C)

| | | |
|---|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను | - | రూ.16,610/- లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను | - | రూ. 7,850/- లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - | రూ. 8,760/- లు |

2) 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.16,610/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.29-1-2022 వరకు, ఆ తదుపరి ది.30-1-2022 నుండి నెలకు రూ.9,966/- లు చొప్పున చెల్లించబడును.

3)

| | | |
|---|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన మరణ పారితోషికము | - | రూ.3,44,322/- లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన మరణ పారితోషికము | - | రూ.2,58,353/- లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - | రూ. 85,969/- లు |

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను లాభములను శ్రీమతి టి.విజయలక్ష్మి, భర్త: (లేటు) శ్రీ టి.శివ నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంటు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-104942/2017) (E.No.143695/2017)

15/53- విజయవాడ నగరపాలక సంస్థలో పార్కు సూపర్‌వైజర్‌గా కోడ్ నెం.1907ను కలిగి పని చేయుచూ, ది.31-12-2011న వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ పి.రామారావు గార్పై క్రమ శిక్షణా చర్యలు పెండింగ్‌లో ఉన్నందున మరియు వారు సర్వీసులో ఉన్న సమయములో విధి నిర్వహణ నిమిత్తం పొందిన అడ్వాన్సులు పెండింగ్‌లో ఉన్నందున మరియు వారి పైన గౌరవ ఉప లోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ నందు CMP No.34/2013, 576/2011/B2 నందు అభియోగములు ఉన్న కారణముగా, ప్రభుత్వం వారి G.O.Ms.No.429, dt.30-9-2013 మరియు G.O.Ms.No.1465, dt.30-9-2013 ల ప్రాతిపదికగా Rc.C22-102392/2012, dt.19-11-2012న గల ఈ కార్యాలయపు ఎండార్సుమెంటులను పురస్కరించుకొని 2010 PRC ప్రకారం గతంలో జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.004310/P-2/2014-15, dt.9-4-2014 నందు గల సిఫార్సు మేరకు మరియు గతంలో గల స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.1743, తేది: 31-5-2014 అనుసరించి 75% ప్రొవిజను పింఛను మంజూరు చేయబడి PPO No.3118 ద్వారా చెల్లించబడుచున్నది.

గౌరవ ఉప లోకాయుక్త, ఆంధ్రప్రదేశ్ వారి ది.26-2-2016న గల ఆదేశములు ప్రాతిపదికన, ప్రభుత్వం వారు శ్రీ పి.రామారావు, రిటైర్డు పార్కు సూపర్‌వైజర్ గార్పై గల క్రమశిక్షణా చర్యలు (ఛార్జెస్) రద్దుపరచుచూ G.O.Rt.No.245 MA&UD (Vig.II.2) Department, dt.27-4-2016గా గల ఉత్తర్వులు జారీ చేయబడినందున, అందుపై స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.9/403, తేది: 3-12-2016 ప్రకారం శ్రీ పి.రామారావు గారికి పూర్తి పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు అనుమతి

మంజూరు చేయబడిన కారణముగా, ది.18-3-2017న గల ఫైనాన్షియల్ ఎడ్వైజర్ & చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసర్ గారి రిమార్కులందు వ్యక్తిగత మరియు విధి నిర్వహణ నిమిత్తంగా పొందిన అడ్వాన్సులు అన్నియు అడ్జస్టు అయినట్లు తెలిపిన కారణముగా ఇవ్వబడిన Rc.C22-102392/2012, తేది: 23-3-2017న గల ఈ కార్యాలయపు ఉత్తర్వులను అనుసరించి మరియు శ్రీ పి.రామారావు గారు, తాను సర్వీసులో ఉండగా విధి నిర్వహణ నిమిత్తము పొందిన అడ్వాన్సుల విషయములో భవిష్యత్తులో ఏమైనా ఆడిట్ అభ్యంతరములు వచ్చిన యెడల లేదా గతములో పొందిన అడ్వాన్సులు అడ్జస్టు కానట్లు ఋజువైన యెడల సదరు మొత్తములను తనకు చెల్లించబడు పింఛను నుండి మినహాయింపు చేయుటకు తనకు అభ్యంతరము లేదని తెలుపుచూ, ది.25-3-2017 నోటరీ అఫిడవిట్‌ను సమర్పించినందున G.O.Ms.No.100, dt.6-4-2010 ప్రాతిపదికన శ్రీ పి.రామారావు, రిటైర్డు పార్కు సూపర్‌వైజర్ గారికి 2010 PRC ప్రకారం ఇవ్వబడుచున్న 75% ప్రొవిజను పింఛనును రద్దుపరచి 2010 PRC ప్రకారం పూర్తి పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకుగాను ఈ క్రింద తెలిపిన విధంగా జిల్లా ఆడిట్ అధికారి గారు, వారి లేఖ నెం.SA.No.MC/004310/SP/P-2/2016-17, dt.6-4-2017 ద్వారా సిఫార్సు చేసినారు.

1) (A) ప్రస్తుతము 2010 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004310/SP/P-2/2016-17, తేది: 6-4-2017గా గల సిఫార్సు ప్రకారం సవరించిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.10,910/- లు చొప్పున పింఛనుదారుకు ది.1-1-2012 నుండి ("1-C" లో చూపిన విధముగా) మరియు పదవీ విరమణ పారితోషికము రూ.4,89,473/- లు ("3" లో చూపిన విధముగా).

(B) గతంలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004310/P-2/297/2014-15, తేది: 9-4-2014 ప్రకారం మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.1743, తేది: 31-5-2014 ప్రకారం మంజూరు చేయబడిన పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,183/- లు చొప్పున పింఛనుదారుకు ది.1-1-2012 నుండి చెల్లించబడుచున్నది.

(C)

| | | |
|---|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను | - | రూ.10,910/-లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పింఛను | - | రూ. 8,183/-లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - | రూ. 2,727/-లు |

2) 2010 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.10,910/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.5-12-2018 వరకు, ఇందు ఏది ముందైతే అప్పటివరకు, ఆ తదుపరి ది.6-12-2018 నుండి నెలకు రూ.6,546/-లు చొప్పున కుటుంబ పింఛను మంజూరు చేయవలసిన సందర్భం ఏర్పడినప్పుడు పింఛను నిబంధనలకు లోబడి చెల్లించబడును.

3)

| | |
|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము | - రూ.4,89,473/- లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన పదవీ విరమణ పారితోషికము | - రూ. 00/- లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - రూ.4,89,473/- లు |

కావున, సదరు 2010 PRC ప్రకారం శ్రీ పి.రామారావు, రిటైర్డు పార్కు సూపర్‌వైజర్ గారికి 2010 PRC ప్రకారం చెల్లించబడుచున్న 75% ప్రొవిజను పింఛనును రద్దుపరచి, 2010 PRC ప్రకారం పూర్తి పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-102392/2012) (E.No.112505/2016)

16/54- G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015 ప్రకారం ది.31-1-2017న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మేన్ గారికి G.O.Ms.No.51, dt.8-5-2015గా గల 2015 PRC ప్రకారం, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004459/P-2/2016-17, తేది: 6-4-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.26,975/- లు చొప్పున ది.1-2-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/- లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.26,975/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.27-1-2022 వరకు ఏది ముందైతే అప్పటివరకు, అ తదుపరి ది.28-1-2022 నుండి నెలకు రూ.16,185/- లు చొప్పున శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మేన్ గారి భార్య అయిన శ్రీమతి ఎమ్.వెంకటరత్నకుమారికి చెల్లించబడును.
4) శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మేన్ గారు ది.31-1-2015న అప్పటివరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరము ఏప్రియల్-2015 నుండి ఆగష్టు-2015 వరకు 5 నెలలకు చెల్లించబడిన నెలవారీ పింఛను మొత్తము రూ.1,25,475/- లు మాత్రమే, మరి ఏ ఇతర పింఛను లాభములు చెల్లించబడలేదు.
5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015న ఉద్యోగి పదవీ విరమణ వయో పరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయో పరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మేన్ గారు ది.1-9-2015న తిరిగి విధులలోకి Rc.C5-142194/2015, dt.3-10-2015, మరియు Rc.CE-114426/2015, dt.6-10-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. **వారికి 1-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయుటమైనది.** 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన నాటి నుండి ది.31-8-2015 వరకు గల పీరియడ్‌కు వారికి అర్హత గల శెలవుగా మంజూరు చేయబడినది. కావున, **ఏక కాలములో ఒక వ్యక్తికి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములు చెల్లించబడవు.** ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి 58 సం.ల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములను 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన సందర్భంగా మంజూరు చేయబడు లాభముల నుండి మినహాయింపు చెయ్యబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు, లైన్‌మేన్ గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-101369/2017) (E.No.141388/2017)

17/55- G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015 ప్రకారం ది.28-2-2017న 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన శ్రీ డి.కృష్ణ, ఫిల్టర్ బెడ్ ఆపరేటరు గారికి G.O.Ms.No.51, dt.8-5-2015గా గల 2015 PRC ప్రకారం జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/SP-004455/P-2/2016-

17, dt.7-4-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా పదవీ విరమణ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.24,300/- లు చొప్పున ది.1-3-2017 నుండి,
2) పదవీ విరమణ పారితోషికము రూ.8,00,000/- లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను నెలకు రూ.24,300/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 5 సంవత్సరముల తరువాత లేదా ది.2-2-2022 వరకు ఏది ముందైతే అప్పటివరకు, అ తదుపరి ది.3-2-2022 నుండి నెలకు రూ.14,580/- లు చొప్పున శ్రీ డి.కృష్ణ, ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గారి భార్య అయిన శ్రీమతి డి.వెంకటేశ్వరమ్మకు చెల్లించబడును.
4) శ్రీ డి.కృష్ణ గారు ది.28-2-2015న అప్పటివరకు అమలులో ఉన్న 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినారు. వారికి పదవీ విరమణ అనంతరము మార్చి-2015 నుండి ఆగష్టు-2015 వరకు = 6 నెలలకు చెల్లించబడిన నెలవారీ పింఛను మొత్తము రూ.1,35,324/- లు మాత్రమే, మరి ఏ ఇతర పింఛను లాభములు చెల్లించబడలేదు.
5) ప్రభుత్వం వారు G.O.Ms.No.191 MA&UD (D1 Department), dt.31-8-2015న ఉద్యోగి పదవీ విరమణ వయో పరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయో పరిమితికి పెంపుదల చేసిన కారణముగా, శ్రీ డి.కృష్ణ, ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గారు ది.1-9-2015న తిరిగి విధులలోకి Rc.C5-142194/2015, dt.3-10-2015 మరియు Rc.CE-114426/2015, dt.6-10-2015గా గల ఉత్తర్వుల ద్వారా అనుమతించబడినారు. **వారికి 1-సెప్టెంబరు-2015 నుండి పింఛను చెల్లింపును నిలుపుదల చేయటమైనది.** 58 సంవత్సరాల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసిన నాటి నుండి ది.31-8-2015 వరకు గల పీరియడ్‌కు వారికి అర్హత గల శెలవుగా మంజూరు చేయబడినది. ఏక కాలములో ఒక వ్యక్తికి జీతము మరియు పదవీ విరమణ పింఛను లాభములు చెల్లించబడవు. కావున, ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి 58 సం.ల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేసినందున, చెల్లించబడిన పింఛను లాభములను 60 సంవత్సరముల వయో పరిమితి కారణముగా పదవీ విరమణ చేయు సందర్భంగా మంజూరు చేయబడు లాభముల నుండి మినహాయింపు చెయ్యబడును.

కావున, సదరు పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ డి కృష్ణ, ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గారికి మంజూరు చేయుటకుగాను, అనుమతి కోరుచూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-101370/2017) (E.No.141314/2017)

18/56- ది.3-6-2015న మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య, డ్రైవరు గారి భార్య అయిన శ్రీమతి టి.వెంకట నాగులు గారికి కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము నందు 1వ భాగమును మరియు వారి నలుగురు కుమారులకు మరణ పారితోషికము నందు 2వ, 3వ, 4వ మరియు 5వ భాగములను మంజూరు చేయుటకుగాను, జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ నెం.SA.No.MC/004689/DCRG/P-2/2016-17, తేది: 6-3-2017 నందు ఈ దిగువ తెలిపిన విధంగా సిఫార్సు చేసినారు.

1) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004689/DCRG/P-2/2016-17, తేది: 6-3-2017 ప్రకారం మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య, డ్రైవరు గారి భార్య అయిన శ్రీమతి టి.వెంకట నాగులు గారికి కుటుంబ పింఛను నెలకు రూ.21,245/- లు చొప్పున ది.4-6-2015 నుండి మరియు మరణ పారితోషికము 1వ భాగమునకు రూ.1,57,117/- లు ఒకే మొత్తముగాను,

2) కుటుంబ పింఛను నెలకు రూ.21,245/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.2-6-2022 వరకు, ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి ది.3-6-2022 నుండి నెలకు రూ.12,747/- లు చొప్పున శ్రీమతి టి.వెంకట నాగులు గారికి చెల్లించబడును.

3) జిల్లా ఆడిట్ అధికారి లేఖ నెం.SA.No.MC/004689/DCRG/P-2/2016-2017, తేది:6-3-2017 ప్రకారం మరణ పారితోషికము 2వ భాగమును మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య గారి కుమారుడైన శ్రీ టి.వెంకట దుర్గారావుకు రూ.1,57,117/- లు, ఒకే మొత్తముగాను,

4) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004689/DCRG/P-2/2016-2017, తేది: 6-3-2017 ప్రకారం మరణ పారితోషికము 3వ భాగమును మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య, డ్రైవరు గారి కుమారుడైన శ్రీ టి.సత్యనారాయణకు రూ.1,57,116/- లు ఒకే మొత్తముగాను,

5) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004689/DCRG/P-2/2016-2017, తేది: 6-3-2017 ప్రకారం మరణ పారితోషికము 4వ భాగమును మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య, డ్రైవరు గారి కుమారుడైన శ్రీ టి.కోటయ్యకు రూ.1,57,116/- లు ఒకే మొత్తముగాను,

6) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004689/DCRG/P-2/2016-2017, తేది: 6-3-2017 ప్రకారం మరణ పారితోషికము 5వ భాగమును మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య, డ్రైవరు గారి కుమారుడైన శ్రీ టి.ఏసుదాసుకు రూ.1,57,116/- లు ఒకే మొత్తముగాను,

కావున, సదరు కుటుంబ పింఛను లాభములను ది.3-6-2015న మరణించిన శ్రీ టి.వెంకట నరసయ్య, డ్రైవరు గారి భార్య అయిన శ్రీమతి టి.వెంకట నాగులు గారికి మరియు వారి నలుగురు కుమారులకు మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.

(Rc.C11-121936/2016) (E.No.143694/2017)

19/57- ది.21-9-2014న మరణించిన శ్రీ ఎస్.వి.వసంతరావు, ఫౌంటేన్ క్లీనరు, కోడ్ నెం.4215 గారి భార్య అయిన శ్రీమతి ఎస్.అంజమ్మ, PPO No.3176 గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004482/SP/P-2/2016-17, dt.21-2-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) (A) ప్రస్తుతము 2015 PRC ప్రకారం సవరించిన కుటంబ పింఛను నెలకు రూ.15,730/- లు చొప్పున పింఛనుదారుకు ది.22-9-2014 నుండి ("1-C" లో చూపిన విధముగా) మరియు మరణ పారితోషికము రూ.4,02,579/- లు ("3" లో చూపిన విధముగా).

<u>ఇందు తెలిపిన లాభములను 2015 PRC నిబంధనల ప్రకారం చెల్లించబడును.</u>

(B) గతంలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004482/FP/P-2/2014-15, తేది: 25-5-2015 ప్రకారం మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.18/111, తేది: 4-7-2015 ప్రకారం మంజూరు చేయబడిన కుటుంబ పింఛను నెలకు

రూ.7,430/- లు చొప్పున పింఛనుదారుకు ది.22-9-2014 నుండి మరియు మరణ పారితోషికము రూ.3,10,611/- లు మంజూరు చేయబడినది.

(C) ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను - రూ.15,730/- లు
గతంలో ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను - రూ. 7,430/- లు
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము - రూ. 8,300/- లు

2) 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.16,610/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.29-1-2022 వరకు, ఆ తదుపరి ది.30-1-2022 నుండి నెలకు రూ.9,438/- లు చొప్పున చెల్లించబడును.

3) ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన మరణ పారితోషికము - రూ.4,02,579/- లు
గతంలో ఆథరైజ్ చేయబడిన మరణ పారితోషికము - రూ.3,10,611/- లు
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము - రూ. 91,968/- లు

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను లాభములను శ్రీమతి ఎస్.అంజమ్మ, భర్త: (లేటు) శ్రీ ఎస్.వి.వసంతరావు, ఫౌంటేన్ క్లీనరు గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-157208/2016) (E.No.132734/2016)

20/58- ది.18-11-2014న మరణించిన శ్రీ బి.కనకరాజు, వాచ్‌మేన్, కోడ్ నెం.4948 గారి భార్య అయిన శ్రీమతి బి.కళ్యాణి, PPO No.3186 గారికి జిల్లా అడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC / SP-004480 / P-2 / 2016-17, తేది: 23-3-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) (A) ప్రస్తుతము 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.13,680/- లు చొప్పున పింఛనుదారుకు ది.19-11-2014 నుండి ("1-C" లో చూపిన విధముగా) మరియు మరణ పారితోషికము రూ.3,20,318/- లు ("3" లో చూపిన విధముగా).
ఇందు తెలిపిన లాభములను 2015 PRC నిబంధనల ప్రకారం చెల్లించబడును.

(B) గతంలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004480/FP/P-2/2014-15, తేది: 25-5-2015 ప్రకారం మరియు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.15/141, ది.30-7-2015 ప్రకారం కుటుంబ పింఛను నెలకు రూ.6,455/-లు చొప్పున పింఛనుదారుకు ది.19-11-2014 నుండి మరియు మరణ పారితోషికము రూ.2,46,885/- లు మంజూరు చేయబడినది.

(C) ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను - రూ.13,680/- లు
గతంలో ఆథరైజ్ చేయబడిన కుటుంబ పింఛను - రూ. 6,455/- లు
ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము - రూ. 7,225/- లు

2) 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.13,680/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.18-11-2021 వరకు, ఆ తదుపరి ది.19-11-2021 నుండి నెలకు రూ.8,208/- లు చొప్పున చెల్లించబడును.

3)

| | |
|---|---|
| ప్రస్తుతం ఆథరైజ్ చేయబడిన మరణ పారితోషికము | - రూ.3,20,318/- లు |
| గతంలో ఆథరైజ్ చేయబడిన మరణ పారితోషికము | - రూ.2,46,885/- లు |
| ఇంకనూ చెల్లించవలసిన వ్యత్యాసము | - రూ. 73,433/- లు |

కావున, సదరు 2015 PRC ప్రకారం సవరించిన కుటుంబ పింఛను లాభములను శ్రీమతి బి.కళ్యాణి, భర్త: (లేటు) శ్రీ బి.కనకరాజు, వాచ్‌మేన్ గారికి మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.C11-106046/2017) (E.No.144582/2017)

21/59 - ది.16-9-2016న శ్రీమతి యు.రమణమ్మ, గార్డినరు గారి భర్త అయిన శ్రీ యు.దుర్గారావు గారికి కుటుంబ పింఛను మరియు మరణ పారితోషికము నందు 1వ భాగమును మరియు వారి ఇద్దరు కుమారులకు మరణ పారితోషికము నందు 2వ మరియు 3వ భాగములను మంజూరు చేయుటకుగాను జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారు వారి లేఖ నెం.SA.No.MC/004692/DCRG/P-2/2016-17, తేది: 28-3-2017 నందు ఈ దిగువ తెలిపిన విధముగా సిఫార్సు చేసినారు.

1) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004692/DCRG/P-2/2016-17, తేది: 28-3-2017 ప్రకారం ది.16-9-2016న మరణించిన శ్రీమతి యు.రమణమ్మ, గార్డినరు గారి భర్త అయిన శ్రీ యు.దుర్గారావు గారికి కుటుంబ పింఛను నెలకు రూ.12,920/- లు చొప్పున ది.17-9-2016 నుండి మరియు మరణ పారితోషికము 1వ భాగమును రూ.91,782/- లు, ఒకే మొత్తముగాను,
2) కుటుంబ పింఛను నెలకు రూ.12,920/- లు చొప్పున పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరములు దాటిన తరువాత లేదా ది.15-9-2023 వరకు ఏది ముందయితే అప్పటివరకు, ఆ తదుపరి ది.16-9-2023 నుండి నెలకు రూ.7,752/- లు చొప్పున శ్రీ యు.దుర్గారావు గారికి చెల్లించబడును.
3) శ్రీ యు.దుర్గారావు గారు, విజయవాడ నగరపాలక సంస్థ నందు మలేరియా విభాగములో వర్కరుగా ఉద్యోగము చేయుచున్నందున, వీరికి కుటుంబ పింఛను నందు కరువు భత్యము (D.R) చెల్లించబడదు.
4) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004692/DCRG/P-2/2016-2017, తేది: 28-3-2017 ప్రకారం మరణ పారితోషికము 2వ భాగమును మరణించిన శ్రీమతి యు.రమణమ్మ, గార్డినరు గారి కుమారుడైన శ్రీ యు.ప్రసాద్‌కు రూ.91,781/- లు ఒకే మొత్తముగాను,
5) జిల్లా ఆడిట్ అధికారి గారి లేఖ నెం.SA.No.MC/004692/DCRG/P-2/2016-2017, తేది: 28-3-2017 ప్రకారం మరణ పారితోషికము 3వ భాగమును మరణించిన శ్రీమతి యు.రమణమ్మ, గార్డినరు గారి కుమారుడైన శ్రీ యు.రాజేష్‌కు రూ.91,781/- లు ఒకే మొత్తముగాను.

కావున, సదరు కుటుంబ పింఛను లాభములను ది.16-9-2016న మరణించిన శ్రీమతి యు.రమణమ్మ, గార్డినరు గారి భర్త అయిన శ్రీ యు.దుర్గారావు గారికి మరియు వారి ఇద్దరు కుమారులకు మంజూరు చేయుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవటమైనది. (Rc.C11-102209/2017) (E.No.147153/2017)

22/60 - ది.11-12-2013న మరణించిన శ్రీ డి. శంకర్ రెడ్డి, పి.హెచ్.వర్కరు, కోడ్ నెం.4060 గారి భార్య అయిన శ్రీమతి డి.వెంకట లక్ష్మి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004502/FP/P2/2016-17, తేది: 13-2-2017 నందు ఈ దిగువన తెలిపిన పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున ది.2-6-2014 నుండి మరియు పింఛనుదారు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.11-12-2020 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి ది.12-12-2020 నుండి నెలకు రూ.9,702/- చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయునని తెలిపినారు.

కావున, సదరు పింఛను లాభములు శ్రీమతి డి.వెంకట లక్ష్మి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-103976/2017)

23/61- ది.12-12-2015న చనిపోయిన శ్రీ కె.నాగ మల్లేశ్వర రావు, కోడ్ నెం.3075, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA.No.MC/004691/DCRG/P-2/2016-17, dt.13-03-2017 నందు ఈ దిగువ తెలిపిన చనిపోయిన పింఛను లాభములను సదరు పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి భార్య శ్రీమతి కె.నరసమ్మ గారికి మరియు కుమారుడు శ్రీ కె.నరసింహారావు గారికి నిర్ణయించి పంపినారు.

1) కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున ది.13-12-2015 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.6,29,792/-లు రెండు సమాన భాగములుగా (భార్య శ్రీమతి కె.నరసమ్మ, కుమారుడు శ్రీ కె.నరసింహారావు గారికి)
3) కుటుంబ పింఛను నెలకు రూ.17,085/-లు చొప్పున మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తరువాత లేదా ది.12-12-2022 వరకు ఏది ముందైతే అంతవరకు, తదుపరి ది.13-12-2022 నుండి నెలకు రూ.10,251/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున, సదరు కుటుంబ పింఛను మరియు పదవీ విరమణ పారితోషికములను చనిపోయిన శ్రీ కె.నాగ మల్లేశ్వర రావు, కోడ్ నెం.3075, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-105385/2017)

24/62- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.03-04-2017 నుండి ది.15-04-2017 తో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.29-04-2017 శనివారం సాయంత్రం గం.04.30 ని.లకు జరుగు**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి**
**అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

25/63 - విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో గల సంపర తాతబ్బాయి కళ్యాణ మండపమును శ్రీ ఆర్.వి.నాగకుమార్‌కు ది.13-6-2003 నుండి ది.12-6-2015 వరకు లీజు రెన్యువల్ చేయటమైనది.

ది.12-06-2015తో లీజు కాలము 12 సంవత్సరములు పూర్తయినది. ఆ ప్రకారం కళ్యాణ మండపమును స్వాధీనము చేయవలసినదిగా నోటీసును పంపడమైనది.

శ్రీ ఆర్.వి.నాగకుమార్ తనకు ప్రస్తుత సంవత్సరము అద్దె రూ.1,56,436/- లపై 33 1/3% పెంచి రూ.2,08,580/-లు సంవత్సరానికి చెల్లించు పద్ధతిపై మరియొక 3 సంవత్సరముల కాలమునకు లీజును పొడిగించవలసినదిగా కోరుతూ గౌరవ హైకోర్టు నందు WP.No.24582/2015, ది.6-8-2015న కేసును దాఖలు చేసినారు.

గౌరవ హైకోర్టు వారు WP.MP.No.31915/2015 in WP.No.24582/2015, dt.6-8-2015న ఈ దిగువ తెలిపిన విధముగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడమైనది.

The Respondent-Corporation is directed to consider the application submitted by the Petitioner for renewal of lease for further period of three years by duly taking note of the renewal granted to other similar properties of the Respondent-Corporation, within a period of two weeks, from the date of receipt of this orders. Till the application for renewal of lease is considered and appropriate orders are passed, the Respondents shall not interfere with the possession of the subject premises of the Petitioner.

గౌరవ హైకోర్టు వారు పైన తెలియజేయబడిన మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి, సంపర తాతబ్బాయి కళ్యాణ మండపమునకు సంవత్సరపు లీజు అద్దె రూ.1,56,436/- లపై 33 1/3% పెంచి రూ.2,08,580/-లు మరియు సేవా పన్ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిర్ణయించబడిన రేట్ల ప్రకారం చెల్లించు పద్ధతిపై మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.13-6-2015 నుండి ది.12-6-2018 వరకు లీజు కాలమునకు కొనసాగించు విషయమై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-122927/2014) (E.No.29107)

26/64 - విజయవాడ నగరములో ప్రధానమైన రోడ్లు అయిన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24X7) Litter Free Zone చేయుటకు 56 కిలోమీటర్లు 3 షిఫ్ట్‌లలో శుభ్రపరచుటకు ఆధునిక పద్ధతులలో నిర్వహించుటకు టెండర్ పిలిచి అర్హత కలిగిన సంస్థ మెస్సర్స్ బి.వి.జి ఇండియా లిమిటెడ్, పూనె వారికి 4 నెలలకు అప్పగించుటకు రూ.1,75,00,000/-లు మంజూరు చేయుచూ ది: 29-1-2016 న తీర్మానం నెం.531 ద్వారా ఆమోదించియున్నారు.

ది.08-01-2016న Litter Free Zone పనిని M/s.BVG India Limited, Pune వారికి అప్పగించగా, ది.27-1-2016 నుండి ప్రారంభించినారు. కానీ వారు పారిశుధ్యము సరిగా నిర్వహించని కారణముగా అనేకసార్లు నోటీసులు జారీ చేయటమైనది. అయిననూ వారి పని విధానము సరిగా లేనందున, ది.21-3-2016న కాంట్రాక్ట్ రద్దు చేయడమైనది.

స్టాండింగ్ కమిటీ వారి తీర్మానము నెం.44/162, తేది: 7-5-2016 ప్రకారము 1) తెలుగు యువజన సంఘం ప్రెసిడెంట్ పి.సత్యవతి, 2) బంగారు తల్లి మదర్ థెరిస్సా ప్రెసిడెంట్ శ్రీమతి టి.రమణమ్మ 3) మెస్సర్స్ దుర్గా భవానీ డ్వాక్వా గ్రూప్, ప్రెసిడెంట్ శ్రీ ఎస్. మల్లేశ్వర రావులతో సదరు Litter Free Zone పనులను నిర్వహించుటకు ది.07-5-2016 నుండి ది.31-8-2016 వరకు Rc.No.A/1130/2014, తేది: 4-8-2014 ప్రకారము ఒక వర్కరునకు రోజుకు రూ.303/-లు చొప్పున చెల్లించు విధముగా సప్లై ఆర్డర్ ఇవ్వటం జరిగినది. అటులనే పైన పేర్కొన్న మూడు గ్రూపుల వారి శానిటేషన్ వర్కర్‌లను లిట్టర్ ఫ్రీ ప్రోగ్రామ్ నిర్వహణకు ఆఫీసుకు సప్లై చేసినారు.

ది.01-9-2016 నుండి ది.31-3-2017 వరకు 7 నెలలకు Litter Free Zone వర్కు నిర్వహించుటకు అగు వ్యయము రూ.1,33,56,000/-లు టెండర్లు ఆహ్వానించుటకుగాను ది.25-8-2016న కమీషనర్ గారు ఆదేశములు జారీ చేసినారు.

ది.02-9-2016న ఈనాడు మెయిన్ ఎడిషన్ దిన పత్రిక నందు ప్రకటన ఇవ్వటం జరిగినది. Litter Free Zone నిమిత్తం 180 మంది వర్కర్లు కావాలని ఒక వర్కరుకు రోజుకు రూ.350/-లు చొప్పున సప్లై చేయవలసినదిగా ప్రకటన చేయుట జరిగినది.

సదరు ప్రకటన ప్రకారం 24 మంది టెండరుదార్లు పాల్గొని వారు సప్లై రేటును నమోదు చేసినారు. సదరు టెండర్లను ది.14-9-2016న తెరచి కంపారిటివ్ స్టేట్‌మెంట్‌ను తయారు చేసి కమీషనరు గారికి సమర్పించుట జరిగినది. సదరు టెండర్లలో నో లాస్ - నో ప్రాఫిట్ క్రింద (1) వి.సీతారామ్ (2) సిహెచ్.శాంతి స్వరూప్ (3) ఆర్.ప్రసాద్‌లు వారి టెండర్లలో రూ.350/- లు చొప్పున ఒకే ధర కోట్ చేసినారు. ముగ్గురు టెండరుదార్లు ఒకే రేటును కోట్ చేసిన కారణముగా వారికి 2015-16 సంవత్సరమునకు సంబంధించిన టర్నోవర్ వివరములను అడుగుటకు అనుమతి కోరుతూ ది.31-8-2016 కాంట్రాక్టు పీరియడ్ పూర్తి అయిన కారణముగా టెండర్లు ఫైనలైజ్ అయ్యేవరకు పాతవారి ద్వారానే ది.1-9-2016 నుండి పని చేయించుటకు అనుమతి కోరడమైనది.

సదరు నోటుపై కమీషనరు గారు ది.5-10-2016న N.F.P.No.109 ద్వారా Pl. discuss అని పేర్కొనినారు.

కమీషనరు గారితో చర్చించిన పిమ్మట G.O.Ms.No.279, dt.31-12-2015ను అమలుపరచుటకుగాను సిటీ టాస్కు ఫోర్సు కమిటీని ఏర్పాటు చేయుట ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నమెంటు వారికి ఫైనాన్షియల్ ఎస్టిమేషన్ లేఖ తయారు చేయుట, టెక్నికల్ శాంక్షన్ కొరకు ఇంజనీర్-ఇన్-చీఫ్ వారికి లేఖ తయారు చేయుట మొదలైన పనులతో ముమ్మరమైన చర్యలు జరుగుట వలన G.O.Ms.No.279 ఒకటి, రెండు నెలలలో పూర్తగుననే కారణము చేత టెండర్లను రద్దుపరచమని మౌఖికముగా చెప్పిన కారణముగా కాంట్రాక్టర్ల EMD లను తిరిగి వారికి ఇవ్వబడినవి.

ప్రస్తుతము టెండర్లు రద్దు చేసిన కారణముచేత మరియు G.O.Ms.No.279 అమలు చేయుటకుగానీ తగు సమయము అవసరమై ఉన్నందున అప్పటివరకు పాత గ్రూపులను తప్పనిసరి పరిస్థితులలో వేరే మార్గము లేక వారి చేతనే శానిటేషన్ పనులు కొనసాగించబడుచున్నవి.

